కాంగ్రెస్ సర్కార్ మోసపూరిత గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్ల బతుకులను రోడ్డుకీడ్చిందని తెలంగాణ ఆటో జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. - సిటీబ్యూరో

మహా నగరంలో మోసగాడు

నేవీలో ఉద్యోగాలు.. వ్యాపారంలో పెట్టుబడి పేరుతో టోకరా

నిందితులను అరెస్టు చేసిన మధురానగర్ పోలీసులు

వెంగళరావునగర్, నవంబర్ 13: అతడో మోసగాడు. తన మాయమాటలతో మభ్యపెట్టి లక్షల్లో దండుకుని ఉడాయిస్తాడు. తాను పేరు గాంచిన జ్యోతిష్య నిపుణుడనని.. రాజకీయ పలుకుబడి, పరపతి ఉన్నదని చెప్పి నేవీలో ఉద్యోగం పేరిట ఒకరిని, వాస్తు దోషానికి పరిహారం చేస్తానని నమ్మించి మరొకరిని, వ్యాపారంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలంటూ వేరొకరిని మోసం చేసి లక్షల రూపాయలు దోచుకున్నాడు. ఈ మాయగాడిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడలోని హెచ్బీ రెసిడెన్సీలో ఉమా మధుసూదన్ (52) మార్చి నెలలో అద్దెకు దిగాడు. అతడితో పాటు అతడి ఫ్లాట్లో పి.సంతోష్కుమార్, జె.రాకేశ్, పి.సుమాంజలి కూడా ఉన్నారు. తాను జ్యోతిష్య నిపుణుడనని.. ఓఆర్ఎస్ హెల్త్ డ్రింక్స్ బిజినెస్తో పాటు తనకు రాజకీయంగా మంచి పలుకుబడి కూడా ఉన్నదంటూ చుట్టుపక్కల వారికి చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలో ఇదే ప్రాంతంలో ఉంటున్న నర్సింగరావు తనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, తన ఇంటి వాస్తును చూడాలని ఉమా మధుసూదన్ను సంప్రదించాడు. పూజలు చేయాలని చెప్పి అతడి వద్ద నుంచి రూ.లక్షలు దండుకున్నాడు. ఇదే అపార్ట్మెంట్లో వాచ్మన్గా పని చేస్తున్న ఎస్.రాంబాబు వద్ద కూడా అతడి కుమారుడికి ఇండియన్ నేవీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.3లక్షలు తీసుకున్నాడు. ఉద్యోగం రాకపోవడంతో తన రాజకీయ పలుకుబడితో డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇప్పిస్తానని నమ్మబలికి మరో లక్ష దండుకున్నాడు. ఇదే అపార్ట్మెంట్లో ఉండే పల్లే సరితతో వ్యాపారంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించి రూ.7.5 లక్షలు స్వాహా చేశాడు. ఎంతకీ ఉద్యోగాలు రాకపోవడం.. డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు కాకపోవడం.. వ్యాపారంలో ఇస్తానన్న లాభాల మాట అటుంచి.. అసలు డబ్బే ఇవ్వలేదు. అంతేకాదు..

ఉమా మధుసూదన్

చెప్పాపెట్టకుండా ఇంటికి తాళం వేసి ఉడాయించాడు. వేర్వేరు ఫిర్యాదులతో మూడు కేసులు నమోదు చేసిన పోలీసులు.. పరారీలో ఉన్న నిందితుడు మధుసూదన్, అతడికి సహకరించిన సంతోష్, రాకేశ్, సుమాంజలిని అరెస్టు చేసి, రిమాండ్కు తరలించారు. బాధితులు ఇంకా ఉంటే పీఎస్లో ఫిర్యాదు చేయాలని మధురానగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.

రైతుల భూమిని అక్రమంగా సేకరించేందుకు ప్రయత్నిస్తున్న అధికారులను అడ్డుకున్నందుకు 16 మంది రైతులతో సహా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డిని అరెస్టు చేసినందుకు నిరసనగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 13

ప్రభుత్వ సలహాదారు కేకేపై అనుచిత వ్యాఖ్యలు

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, నవంబర్ 13: తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావుతో పాటు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 12లో నివాసముంటున్న వెంకట్రెడ్డి ఇటీవల ఒక యూట్యూబ్ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేశవ రావుతో పాటు మేయర్ గద్వాల్ విజయలక్ష్మిపై పలు ఆరోపణలు చేశాడు. తాను 16 ఏండ్లుగా ఎన్బీటీనగర్లో అద్దె ఇంట్లో ఉంటున్నానని, తాను ఇల్లు కట్టుకుంటుంటే మేయర్ పీఏతో పాటు ఆమె అనుచరులు ఫిర్యాదులు చేసి కూల్చేశారని వీడియోలో ఆరోపించాడు. హఫీజ్పేటలో రవికుమార్ అనే వ్యక్తి అనుమతి లేకుండా ఇల్లు కట్టుకుంటున్నాడని, అతడి వెనుక కూడా మేయర్ ఉన్నదంటూ ఆ వీడియోలో వెంకట్రెడ్డి ఆరోపించాడు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావుపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న వెంకట్రెడ్డి అనే వ్యక్తి పేదలకు వడ్డీలకు అప్పులిచ్చి బస్తీలో సుమారు 10 నుంచి 13 ఇండ్లు ఆక్రమించుకున్నాడని, అతడి వ్యాఖ్యలు కార్యకర్తల మధ్య గొడవలు పెట్టేలా ఉన్నాయని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్బీటీ నగర్కు చెందిన కాంగ్రెస్ నాయకుడు విజయ్కుమార్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు బీఎన్ఎస్ 352 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రూ.7.17 కోట్ల విలువైన డ్రగ్స్ దహనం

సిటీబ్యూరో: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని 31 పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడిన రూ.7 కోట్ల 17లక్షల 82వేల 650 విలువ చేసే 2,380 కిలోల డ్రగ్స్ను తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో(టీజీఎన్ఏబీ) డైరెక్టర్ సందీప్ శాండిల్యా, సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి ఆధ్వర్యంలో పోలీసులు దహనం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సైబరాబాద్ పరిధిలోని శంషాబాద్, రాజేంద్రనగర్, మాదాపూర్, బాలానగర్, మేడ్చల్ జోన్లలోని 31 పోలీసు స్టేషన్ల పరిధిలో 155 కేసులకు సంబంధించి పట్టుబడిన రూ.7.17 కోట్ల విలువ చేసే 2,380 కిలోల నార్కోటిక్ డ్రగ్స్ను నందిగామ మండలం, ఏదులపల్లి గ్రామంలోని జీజే మల్టిక్లేవ్ ప్రై.లి.లో దహనం చేశారు. ఈ దహన ప్రక్రియను క్రైమ్ డీసీపీ కె.నర్సింహ, సైబర్క్రైమ్స్ ఏసీపీ రవీందర్రెడ్డి, సీసీఆర్బీ ఏసీపీ కళింగరావు, నార్కోటిక్స్ అదనపు డీసీపీ జి.నర్సింహారెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

మాంగార్ బస్తీలో పోలీసులపై రాళ్ల తో దాడి

మెహిదీపట్నం, నవంబర్ 13: గంజాయి అమ్ముతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో మాంగార్ బస్తీలో నిందితులను పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై దాడి జరిగింది. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి హబీబ్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఈ ఘటనలో టీ న్యాబ్కు చెందిన ఇన్స్పెక్టర్కు, స్థానిక పీఎస్ ఎస్ఐలకు గాయాలయ్యాయి. ఒక ఎస్ఐకి సంబంధించిన రెండు తులాల బంగారు చైన్ చోరీకి గురైంది. పోలీసుల కథనం ప్రకారం.. మాంగార్ బస్తీలో నివసించే దీపక్ కాంబ్లే (37), అరుణ్ కాంబ్లే (35) పెద్ద ఎత్తున గంజాయి నిల్వ ఉంచుకుని అమ్ముతున్నట్లు టీన్యాబ్ (నార్కోటిక్) పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు మంగళవారం రాత్రి టీన్యాబ్కు చెందిన ఇద్దరు ఇన్స్పెక్టర్లు తమ బృందంతో హబీబ్నగర్ పోలీస్ స్టేషన్కు వచ్చి.. స్థానిక పోలీసుల సహకారం కోరారు. దీనిపై ఉన్నతాధికారులతో ఆసిఫ్నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాంబాబు చర్చిస్తుండగానే.. టీన్యాబ్కు చెందిన ఇన్స్పెక్టర్ రాజేశ్, హబీబ్నగర్ ఎస్ఐ శివ, మరో 15 మంది కలిసి మాంగార్ బస్తీకి వెళ్లారు. అక్కడ పోలీసుల రాకను గమనించిన దీపక్, అరుణ్ సుమారు 30 మందితో కలిసి పోలీసులపై రాళ్లతో దాడి చేయడమే కాకుండా కింద పడేసి కొట్టారు. ఈ దాడిలో టీ న్యాబ్ ఇన్స్పెక్టర్ రాజేశ్, హబీబ్నగర్ ఎస్ఐ శివకు గాయాలయ్యాయి. అంతేకాకుండా.. ఎస్ఐ శివ మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును కొట్టేశారు. సమాచారం అందుకున్న దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ ఆదేశాలతో అదనపు డీసీపీ అశ్వాక్ అహ్మద్, ఏసీపీ విజయ్ శ్రీనివాస్ హుటాహుటిన అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలీసులపై దాడికి కారణమైన దీపక్, అరుణ్ను పట్టుకుని పోలీస్స్టేషన్కు తరలించారు. ఇన్స్పెక్టర్ రాజేశ్, ఎస్ఐ శివ ఫిర్యాదుతో హబీబ్నగర్ ఇన్స్పెక్టర్ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్స్టాలో పరిచయమై.. లైంగిక దాడి

విలేకరి ముసుగులో మోసం చేసిన యువకుడు

వెంగళరావునగర్, నవంబర్ 13: ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయమై.. తాను ఓ దిన పత్రిక విలేకరినంటూ నమ్మించి ప్రేమ పేరుతో మభ్యపెట్టి ఓ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కథనం మేరకు.. ఎల్లారెడ్డిగూడలో నివాసముండే యువతి(22)కి 2020లో ఇన్స్టాగ్రామ్లో పి.ప్రవీణ్ ముదిరాజ్ (28) పరిచయమయ్యాడు. తాను ఓ దిన పత్రిక విలేకరినంటూ చెప్పాడు. ప్రేమిస్తున్నాను.. త్వరలోనే పెండ్లి కూడా చేసుకుంటానని నమ్మించాడు. ఈ సంవత్సరం అక్టోబర్ 30న ఎస్ఆర్ నగర్ పీఎస్ పరిధిలోని అమీర్పేటలో ఉన్న సిన్మో హాటల్కు తీసుకెళ్లి బలవంతంగా అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో పాటు యువతి ఫొటోలు, వీడియోలు తీసుకుని బెదిరించడం మొదలు పెట్టాడు. తనకు డబ్బు ఇవ్వాలని, లేని పక్షంలో వీడియోలు, ఫొటోలు కుటుంబ సభ్యులకు పంపుతానని, సోషల్ మీడియాలో పోస్టు చేస్తానంటూ బెదిరింపులకు దిగాడు. దీంతో బాధితురాలు ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి త్రిష మృతి

ఎల్బీనగర్, నవంబర్ 13: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి మృతి చెందిన ఘటన సరూర్నగర్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి కథనం ప్రకారం.. కర్మన్ఘాట్ న్యూ మారుతీనగర్కు చెందిన లోకేశ్ కూతురు త్రిష (20) నాదర్గుల్లోని ఎంవీఎస్ఆర్ కాలేజీలో డిప్లొమా మూడో సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఉదయం ఆమె కాలేజీకి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరి.. కర్మన్ఘాట్ మందమల్లమ్మ ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డును దాటుతుండగా అతివేగంగా వచ్చిన బైక్ వెనుక నుంచి ఢీకొట్టడంతో కిందపడిపోయింది. ఆ వెంటనే వచ్చిన కారు కూడా ఆమెను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై పడిపోయింది. ఈ ప్రమాదంలో త్రిష తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న సరూర్నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

త్రిష (ఫైల్)

కీసర ఔటర్ రింగ్రోడ్డుపై రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

కీసర, నవంబర్ 13: కీసర ఔటర్ రింగ్రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. కీసర ఇన్స్పెక్టర్ వెంకటయ్య కథనం ప్రకారం.. సుమన్ (32), అతడి భార్య రోషిని (23), రెండేండ్ల పాప వైష్ణవి ఉప్పల్ భగవత్ కాలనీలో ఉంటున్నారు. సుమన్ పంజాబ్ నేషనల్ బ్యాంక్లో మార్కెటింగ్ ఏజెంట్గా పని చేస్తున్నాడు. బుధవారం ఉదయం కారులో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న స్వగ్రామానికి బయలుదేరారు. కీసర ఔటర్ రింగ్ రోడ్డుకు ఉదయం 9.45 గంటల సమయంలో చేరుకోగా.. అతివేగంగా ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని మరో వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుమన్ భార్య రోషిని తలకు బలమైన గాయమై రక్తపు మడుగులో పడిపోయింది. మిగితా ఇద్దరికి కూడా బలమైన గాయాలయ్యాయి. బాటసారులు గమనించి రక్తపు మడుగులో పడిపోయి ఉన్న రోషినిని చికిత్స నిమిత్తం నారపల్లిలోని సూర్య దవాఖానకు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మిషన్లో ఇరుక్కుపోయి కార్మికుడి మృతి

కుత్బుల్లాపూర్, నవంబర్ 13: అట్టలు తయారు చేసే కంపెనీలో పని చేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు మిషన్లో ఇరుక్కుపోయి మృతి చెందాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఎస్ఐ ధర్మేశ్ కథనం ప్రకారం.. జీడిమెట్లలోని గోవర్ధన అట్టల తయారీ కంపెనీలో బీహార్ రాష్ట్రానికి చెందిన శివశంకర్ పాశ్వాన్ (33) ఆపరేటర్గా పని చేస్తున్నాడు. పనిలో భాగంగా బుధవారం కంపెనీలో మిషన్ ఆపరేటింగ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు అందులో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎయిర్పోర్టు కాలనీలో అఘోరిని చూసేందుకు తరలివచ్చిన స్థానికులు

ఆలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

శంషాబాద్ రూరల్, నవంబర్ 13: ఆలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆఘోరి నాగసాధు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం అఘోరి నాగసాధు శంషాబాద్ పరిధిలోని నవగ్రహాల ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. ఆలయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. కారులో పెట్రోల్ సిద్ధంగా ఉంది.. తనను ఇబ్బందులకు గురి చేస్తే ఆత్మార్పణ చేసుకుంటానని స్పష్టం చేశారు. అక్కడి నుంచి జూకల్ గ్రామానికి చేరుకొని అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. అక్కడి నుంచి తిరిగి వెళ్లిపోయారు. ఎయిర్పోర్టు కాలనీలో అఘోరిని చూసేందుకు స్థానికులు భారీ ఎత్తున చేరుకోవడంతో ఇన్స్పెక్టర్ బాలరాజు, ఎస్సై రామచంద్రయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ప్రభుత్వ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

వైద్యశాఖ మంత్రికి వైద్యుల సంఘం వినతి

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, కోశాధికారి రవూఫ్ సహా ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహాను కలిసి వినతిపత్రం అందజేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇటీవల తమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నదని, త్వరలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. డాక్టర్ల ప్రధాన సమస్యలైన 142 జీవో రద్దు, పీజీ చేసిన వారి సరెండర్స్, రెగ్యులర్ ప్రమోషన్స్ , వీవీపీని సెకండరీ గ్రేడ్ సర్వీసెస్గా మార్పు, సుదూర ప్రాంతాలలో పనిచేస్తున్న వైద్యులకు పెరిఫెరల్ అలవెన్స్, డీహెచ్ పరిధిలో పని చేస్తున్న వైద్యులకు ట్రైబౌండ్ ప్రమోషన్స్ వంటి సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. త్వరలోనే డాక్టర్లతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామంటూ మంత్రి హామీ ఇచ్చారని మంత్రిని కలిసిన అనంతరం సంఘం ప్రతినిధి బృందం చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దీన దయాళ్, నాయకులు రామ్సింగ్, రాజు, కవి రమేశ్, వినోద్, రాధిక, జాహ్నవి, అమరావతి, వెంకటమణి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S. No. 1550 of 2020
Between :
ICICI Bank Limited ...Plaintiff
And
Hari Krishna Vennavalli ...Defendant
To,
Hari Krishna Vennavalli
S/o. Mohanacharyulu,
Aged : Major, Occ : Business
R/o : H. No. 3-521, Plot No. 33, Aditya Nagar, Near Pochamma Temple, New Hafeezpet, Miyapur, Hyderabad.
Please take Notice that the above O.S. No. 1550 of 2020 is stand posted to 09.12.2024 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Hyderabad Advocate

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
OS No. 1735 of 2021
Between:-
ICICI Bank Limited ...Plaintiff
And
Swetha Yada ...Defendant
To,
Swetha Yada,
D/o. Ashok Kumar,
Aged : Major, Occ: Business, R/o : H. No. 3-9-628/1, Pragathi Nagar, Mansoorabad, Near Tangrila Homes, Hyderabad, Telangana- 500068.
Please take Notice that the above OS No. 1735 of 2021 is stand posted to 13.12.2024 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Hyderabad Advocate

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O. S. No. 1746 of 2021
Between :
ICICI Bank Limited ...Plaintiff
And
Jakkan Preethi, ...Defendant
To,
Jakkan Preethi, D/o. Hariprasad,
Aged : Major, Occ : Business
R/o : H.No. 8-43/23/1/4, Floor No. 17 & 18, Balaji Hills, Street No. 6, Near Kaman, Uppal, Hyderabad- 500039.
Please take Notice that the above O. S. No. 1746 of 2021 is stand posted to 13.12.2024 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
(BY THE ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Hyderabad Advocate

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్స్ట్రక్షన్ ట్రీట్మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-332542

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్: 10 సం।।ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. NT-335089

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-339312

SPOKEN ENGLISH

★Learn Spoken English Online. Call: B.Venkateshwarloo, M.A. English. 9502699896. NT-334836

PLOT FOR SALE

★కంపెనీ వార్షికోత్సవం ఆఫర్: ఆలేరుకు అతి సమీపంలో వరంగల్ హైవే కేవలం గుంట: 2,49,999/- మాత్రమే. Ph: 7207166289. NT-339304

★నాగార్జున సాగర్ హైవే యాదాద్రి టౌన్లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. NT-339388

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే।।క।।, ఆల్ డె।।, స్పాట్ రిజి।।, బ్యాంక్ లోన్స్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

FLAT FOR SALE

★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247. NT-332541

HOUSE FOR SALE

★House for Sale: G+3 Flr. Koheda ESI Despencer Opp. CR Nagar Clny. Plot 47 part East & South Corner 40-0" Rds., 220 Sq.yd. 6200 Sft. Ph: 7995170539 / 8008170539 / 9912382688. NT-334545

WANTED

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు, PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 9154638558. NT-334541

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ: 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ: 50 వేల వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-339387

★స్త్రీ/ పు।।లు సెక్యూలిటీ గార్డ్స ASO, Qly: 10th- డిగ్రీ, 8 గం।।లు, జీతం: 18 to 30 వేలు, Ex సర్వీస్మెన్ 8గం।।లు, జీతం: DGR పేమెంట్, హౌస్ కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-336739

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

CHANGE OF NAME & DOB

★JC759590N Ex Sub, RAMESH Kumar Yadav, Age: 55, R/o. Plot No. 47, 48, 49, Flat No. 202, Krithi Residency, Yapral, JJ Nagar, TG-87. My Wife's correct Name & DOB is LILAWATI DEVI and 30-12-1974 which is also appearing on the 10th Marksheet. NT-338955

CHANGE OF NAME

★I, BOLLA DHANA LAKSHMI, D/o. Bolla Venkata Kotaiah, Age: 44 years, R/o. H.No. 9-112/SKT/401, Plot 122, 113, Srinivasa Nagar Colony, Nizampet, Medchal-Malkajgiri, Hyderabad, TG-500 090, have Changed My Name from BOLLA DHANA LAKSHMI to GHATTAMANENI DHANA LAKSHMI for all future purposes. NT-326712

★I, GATTAMANENI BHASKAR, S/o. Gattamaneni Linga Rao, Aged About 45 years, Occu: Pvt. Employee, R/o. H.No. 9-112/SKT/401, Flat 401, Plot 112, 113, Srinivasa Nagar Colony, Nizampet, Medchal - Malkajgiri, Hyderabad, TG-500 090, have Changed My Name from GATTAMANENI BHASKAR to GHATTAMANENI BHASKAR for all future purposes. NT-326712

★I, VALAVALA RAMACHANDRA RAO, S/o. Valavala Satyanarayana Murthy, Age: 54 years, H.No. 11-13-6/2, Flat No. 201, Vinamratha Classic Apartment, Road No. 1, Alakapuri, Hyderabad-500 035, T.S., have Changed My Name as VALAVALA VEERAVENKATA RAMACHANDRA RAO. NT-326712

★I, SHAIK MAHABOOB ZAMRUTH, Daughter of Shaik Ismail, Wife of Vishnu Uduthalapally, Residing at 18-59, Jyothi Hospital, Gandhi Nagar, Devarakonda, Po: Deverkonda, Dist: Nalgonda, Telangana-508 248 have Changed My Name and shall hereafter be known as JAHNAVI RAO UDUTHALAPALLY. I have Changed only My Name not My Religion. NT-335866

★I, KOTAMRAJU MOHAN, S/o. Late K.R.R. Sharma, R/o. Plot No. 1, Madhura Enclave, S.V. Nagar, Road No. 1, Keesara Mandal, Nagaram, Medchal-Malkajgiri Dist., TG-500 083. I submit that My Wife Name is Changed from KOTAMRAJU NAGAMANI to G.NAGAMANI D/o. G.V.S.N. Sarma. NT-339320

LOST

★I, SAMEERA BEGUM, D/o. Mohammed Ameer, R/o. H.No. 11-4-767, Jamia Masjid, Chilkalguda, Secunderabad-61, Telangana, have Lost My Original Passport No: F9919358 while shifting My Home. If found: 9951780372. NT-99015

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్సుఖ్నగర్ : 9182777805
మల్కాజ్గిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్నగర్ : 9182777204
కూకట్పల్లి, బాలానగర్ : 9182777205

యాక్సిస్ బ్యాంక్ లిమిట